# RAF SECTOR

## NEWS CLIP

09/07/2021

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Andhra news, Nizamabad (T.S)**

# బోధన్ లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్





సూర్య బోధన్‌పట్టణంలోని పలు ప్రాంతాల్లో 99 రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 60 మంది ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.ఏసీపీ రామారావు మాట్లాడుతూ స్థానిక ప్రదేశాలను ఆర్.ఏ.పి ఫోర్స్ కు పరిచయం చేస్తూ ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టడం జరిగిందని దీనికి నిజామాబాద్ జిల్లా నుండి 60 మంది ఫోర్స్ పాల్గొనడం జరిగిందని అన్నారు.బోధన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ , హెడ్ పోస్టాఫీస్, రెంజల్ బేస్, బ్రాహ్మణ గల్లీ, తట్టికోట్, శక్కర్ నగర్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ విఠల్, అసిస్టెంట్ కమాండెంట్ వి.ఎన్. రావు, సిబ్బంది పాల్గొన్నారు

C/99 BN DEPLOYED FOR FAM-EX. DUTY AT NIZAMABAD, TELANGANA

Media today news, Nizamabad (T.S)

# ఏసిపి రఘు ఆధ్వర్యంలో కేంద్ర బలగం

## - రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్



**మీడియా టుడే జూలై 7:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల కేంద్రంలోని ఏసిపి రఘు, పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలమైన సెంట్రల్ రిజర్వ్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 99 వ బెటాలియన్ వారు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 70 మంది 99వ బెటాలియన్తో అదేవిధంగా ఆర్మూర్ సివిల్ పోలీసుల బృందంతో కలిసి ఆర్మూర్ లోని శివాజీ చౌక్ నుండి ప్రారంభించి పాత బస్టాండ్ రోడ్డు మీదుగా అంగడి బజార్, జిరాయత్ నగర్, క్లాక్ టవర్, మామిడిపల్లి, పెర్కిట్ చౌరస్తా వరకు బెటాలియన్ చే ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి రఘు మాట్లాడుతూ భవిష్యత్తులో రాబోయే పండుగల నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు అసాంఘిక చర్యలు జరగకుండా ప్రజల సంరక్షణకై మేమున్నామనె ధైర్యం కల్పించడానికి సెంట్రల్ రిజర్వ్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఎన్ వి రావ్, వారి 99వ బెటాలియన్ టీం సహకారంతో ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్ కుమార్, ఆర్మూర్ సీఐ సైదేశ్వర్,ఎస్ఐ యాదగిరి, పోలీసుల బృందం పాల్గొన్నారు.

C/99 BN DEPLOYED FOR FAM-EX. DUTY AT NIZAMABAD, TELANGANA

## Photos of Deployment/Fam-Ex Of RAF






**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**